
E-KABURU E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
(తేదీ) 18-05-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



నీట్ ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు » 3లో

కోల్‌కతా ఆశలపై నీళ్లు.. బెంగళూరుతో మ్యాచ్ వర్షా ర్పణం » 6లో



ట్రంప్ నోట మళ్లీ అదే పాట.. జీరో టారిఫ్‌లపై వ్యాఖ్యలు » 4లో



హరిహర వీరమల్లు విడుదలకు సిద్ధం.. ఫ్యాన్స్ ఖుషీ » 5లో



## ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

*రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.*

ఈ కబురు,కర్నూలు: రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం..

తరువాయి 2లో




## పాక్‌కు గూఢచర్యం చేస్తోన్న యూట్యూబర్ అరెస్ట్..

*దేశానికి చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో ఒక మహిళా యూట్యూబర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.*

*ఈ కబురు: పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.*

» 2లో



## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



ఈ కబురు,హైదరాబాద్: పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం (మే 17) హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది.

. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తాయి. దీనిలో భాగంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 'వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జై జైలు కొట్టాలి. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు, ఆర్థిక శక్తి భారతదేశం. గొప్ప శక్తి ఉన్నప్పటికీ ఏ దేశం పై యుద్ధానికి కాలు తీయలేదు. మన దేశాన్ని కాపాడకోవడానికి ఎదురు దాడికి దిగాం. ప్రధాని నరేంద్ర మోదీ విలక్షణమైనటువంటి వ్యూహంతో వ్యవహరించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉంది. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. టెర్రరిజాన్ని అణిచివేయాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ సమస్య కాదు...కశ్మీర్ ఇండియాలో పార్ట్. పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ. మధ్యవర్తిత్వం వర్తించడానికి అమెరికా జోక్యం అవసరం లేదు. మన సమస్యను మనం పరిష్కరించుకోగలం' అని ఆయన స్పష్టం చేశారు.

తరువాయి 2లో

## కోటి మందిని కోటీశ్వరులను చేస్తాం: సీఎం రేవంత్

"రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు విశిష్ట గుర్తింపు సంఖ్య, క్యూఆర్ కోడ్‌తో ప్రత్యేక కార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, ఆ కార్డుల్లో ఆరోగ్య ప్రొఫైల్ వివరాలతో పాటు రుణ, వ్యాపార వివరాలను పొందుపరుస్తామని తెలిపారు."

తరువాయి 2లో



**మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్డులు**

**అందులోనే ఆరోగ్య, వ్యాపార, రుణాల సమాచారం**

**త్వరలో పట్టణ మహిళలను సభ్యులుగా చేర్చే కార్యక్రమం**

**వీహబ్ యాక్సిలరేషన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎం**

ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు విశిష్ట గుర్తింపు సంఖ్య, క్యూఆర్ కోడ్‌తో ప్రత్యేక కార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, ఆ కార్డుల్లో ఆరోగ్య ప్రొఫైల్ వివరాలతో పాటు రుణ, వ్యాపార వివరాలను పొందుపరుస్తామని తెలిపారు. శనివారమిక్కడ వీహబ్ ఆధ్వర్యంలో వీహబ్ సీఈవో సీత పల్లచోళ్ల, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఐటీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ మల్సూర్‌తో కలిసి 'ఉమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమం', చదువుకునే బాలికల కోసం 'యువ ఇన్నోవేషన్' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

## స్పోర్ట్స్ డే ఈవెంట్‌లో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్..



**ఈ కబురు,హైదరాబాద్: : గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఈవెంట్‌లో డీజే పాటకు మిస్ వరల్డ్ బ్యూటీస్ డ్యాన్స్ ఇరగదీశారు. శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల కోసం స్పోర్ట్స్ డే ఈవెంట్ నిర్వహించారు. మొత్తం పది విభాగాల్లో జరిగిన క్రీడల్లో కంటెస్టెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా , మంత్రి జూపల్లి కృష్ణారావు , మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ తదితరులు హాజరయ్యారు. ఈ వెంట్‌లో ప్రపంచ సుందరీమణులు దేవర సినిమాలోని ఆయుధ పూజ పాటకు స్టెప్పులేసి ప్రేక్షకులను అలరించారు.**

**మరోవైపు పలు క్రీడల్లో ప్రపంచ సుందరీమణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్లా మాట్లాడుతూ.. క్రీడలు, మిస్ వరల్డ్‌ల ప్రత్యేక కలయిక అయిన స్పోర్ట్స్ డే ఫిట్‌నెస్ సందేశాన్ని పంపుతుందని, యువతరం ఫిట్‌గా ఉండటానికి, ఆరోగ్యంగా ఉండటానికి స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ పోటీని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషిని ఆయన అభినందించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.**

» 2లో

## ఇక పాక్‌పై దౌత్యయుద్ధం..

**శశిథరూర్ సహా ఏడుగురు ఎంపీలతో విదేశాలకు బ్రీఫింగ్**



**పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ నుంచి విదేశాలకు వెళ్లే ఎంపీల బృందాన్ని కేంద్రం ప్రకటించింది. ఇందులో కాంగ్రెస్ నుంచి శశిథరూర్‌ను ఎంపిక చేసింది.**

ఈ కబురు: ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు.

ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది.వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం.వీరు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు.

తరువాయి 2లో

## త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.**



**ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..**

తరువాయి 2లో

## ముఖ్యమంత్రి మార్పు' అంటూ ప్రతిపక్షాల దుష్ప్రచారం



ఈ కబురు:సీఎం మార్పు, మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ కీలక వ్యాఖ్యలు సీఎం మార్పు ప్రతి పక్షాల తప్పుడు ప్రచారమన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందన్నారు. పలు సమీకరణాల వల్లే మంత్రి వర్గ విస్తరణలో జాప్యం జరుగుతోందన్నారు. మంత్రులు అందరం కలిసే ఉన్నామని.. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.

తరువాయి 2లో

## అవును.. భారత్ క్షిపణుల దెబ్బ మాకు తగిలింది: పాక్ ప్రధాని



**ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన క్షిపణుల కారణంగా తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాక్ ఎట్టకేలకు అంగీకరించింది.**

**ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ 'తో దాయాది పాకిస్థాన్ వణికిపోయింది.**

తరువాయి 3లో

## వలసలదారుల బహిష్కరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు..



**తీవ్రంగా స్పందించిన ట్రంప్ వలసదారుల బహిష్కరణకు సంబంధించిన కేసులో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.**

**ఈ కబురు: వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు.**

తరువాయి 3లో

## మంత్రి శ్రీధర్‌బాబు సహా 13 మందిపై 'కాళేశ్వరం కేసు' కొట్టివేత



**కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసులను నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శనివారం కొట్టేసింది.**

తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

# భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజకీయ, సినీ ప్రముఖుల తో పాటు యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తాయి. దీనిలో భాగంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 'వీరోచిత పోరాటం చేసిన సైనికు లందరికీ జై జైలు కొట్టాలి. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు, ఆర్థిక శక్తి భారతదేశం. గొప్ప శక్తి ఉన్నప్పటికీ ఏ దేశం పై యుద్ధానికి కాలు తీయలేదు. మన దేశాన్ని కాపాడకోవడానికి ఎదురు దాడికి దిగాం. ప్రధాని నరేంద్ర మోదీ విలక్షణమైనటు వంటి వ్యూహంతో వ్యవహరించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉంది. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. టెర్రరిజాన్ని అణిచివేయాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ సమస్య కాదు...కశ్మీర్ ఇండియాలో పార్ట్. పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ. మధ్యవర్తిత్వం వర్తించడానికి అమెరికా జోక్యం అవసరం లేదు. మన సమస్యను మనం పరిష్కరించుకోగలం' అని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామీ వివేకానంద స్టాట్యూ వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పొరుగు దేశం పాకిస్తాన్‌తో స్నేహంగా ఉండేందుకు ప్రయత్నం చేశాం.. కానీ దాయాది దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ భారత్ పై దాడులకు ఉసిగొల్పుతోందని ఫైర్ అయ్యారు. పాకిస్తాన్‌తో చర్చ జరపాలి అంటే అది కేవలం ఆక్రమిత కశ్మీర్, ఉగ్రవాదంపైన మాత్రమే జరగాలన్నారు. కాశ్మీర్ అంశంలో భారత్‌కు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని తేల్చి చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

మొదటి పేజీ తరువాయి

# కోటి మందిని కోటీశ్వరులను చేస్తాం: సీఎం రేవంత్



ఈ సందర్భంగా వీహబ్‌తో 17 సంస్థలు, విద్యాలయాలు ఒప్పందాలు చేసుకున్నాయి. మహిళా సంఘాలకు మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ''మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, కేజీబీవీలకు కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర వస్తువులన్నీ మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలన్న ఆలోచన చేస్తున్నాం. మహిళా సంఘాలకోసం హైటెక్ సిటీ సమీపంలో మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నాం. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన సుందరీమణులు ఈ నెల 21న అక్కడికి వచ్చి మహిళా సంఘాల స్టాళ్లను సందర్శిస్తారు.

**స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటిన ఇందిర**

దివంగత ప్రధాని ఇందిర దేశంలో మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. 1967 ఇండియాచైనా యుద్ధం, 1971 ఇండియాపాక్ యుద్ధంలో దేశాన్ని మహిళా శక్తి గెలిపించింది. సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షురాలిగా పనిచేసి యూపీఏ1, 2 ప్రభుత్వాలను విజయవంతంగా నడిపించి మహిళా శక్తి ఏమిటో చాటిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత స్వయం సహాయక సంఘాలను నిలబెట్టాం. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నాం. నెలకు సగటున ఒక్కో మహిళకు రూ.5 వేలు ఆదా అవుతున్నాయి. గడిచిన 1617 నెలల్లో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ.5,200 కోట్లు చెల్లించాం. మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి బాధ్యత అప్పగించాం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక బృందాల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, వ్యాపారాలు చేసుకునేలా సహకారం అందిస్తాం. మహిళా సంఘాల నుంచి వెయ్యి బస్సులు ఆర్టీసీ కోసం తీసుకుంటామని చెప్పి ఇప్పటికే 150 తీసుకున్నాం. మరో 500 ఆర్టీసీకి ఇచ్చేలా ప్రోత్సహిస్తాం. విదేశీ ప్రతినిధులకు మహిళా సంఘాల ఉత్పత్తులనే బహుమానాలుగా అందిస్తున్నాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**140 చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం..**

ఉమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమం కింద 140 చిన్నతరహా పరిశ్రమల్ని ప్రోత్సహిస్తామని ఐటీ పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ తెలిపారు. వికారాబాద్, వరంగల్, హనుమకొండ, నల్గొండలలో వీహబ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఔటర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ పరిధిలో ఏర్పాటు చేసే ఐదు ఎంఎస్ఎంఈ పార్కుల్లో మహిళలకు పది శాతం ప్లాట్లు కేటాయిస్తామని, వారి కోసం ప్రత్యేక పార్కును ఏర్పాటు చేయనున్నామని వివరించారు. రాష్ట్రంలో 119 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులను (ఎఫ్ఎఫ్‌సీ) త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామని, ఈ ఏడాది నవంబరు నాటికి అందుబాటులోకి వస్తాయని సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ తెలిపారు. నాలుగేళ్లలోనే మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ, ఎస్‌హెచ్‌జీల ద్వారా గురుకుల పాఠశాలలకు

# త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు: సీఎం రేవంత్‌రెడ్డి

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.



మొదటి పేజీ తరువాయి

# పాక్‌కు గూఢచర్యం చేస్తోన్న యూట్యూబర్ అరెస్ట్..



**వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు .**

ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ట్రావెల్ విత్ జో పేరిట ఓ యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్నారు. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సాన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సాన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం




ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం

' 'రైతుబజార్లను 1999లో నేనే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగింది. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తాం. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తాం.

ప్రపంచం గర్వించేలా యోగా డే నిర్వహిస్తాం..

ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలి. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలి. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించా. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలి'' అని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మంత్రి శ్రీధర్‌బాబు సహా 13 మందిపై 'కాళేశ్వరం కేసు' కొట్టివేత

**నాంపల్లి కోర్టు బయట మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, పక్కన హర్కర వేణుగోపాలరావు తదితరులు**

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసులను నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శనివారం కొట్టేసింది. ఈ ప్రాజెక్టులో భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలని శ్రీధర్‌బాబుతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పోరాటం చేశారు. దీనిపై 2017లో పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ పోలీసులు ఆయనతోపాటు ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాలరావు, నాయకులు అన్నయ్యగౌడ్, శశిభూషణ్ కాచె, మరో 9 మందిపై కేసులు నమోదు చేశారు. పలు దఫాలుగా విచారణ జరిపిన కోర్టు వీటిని కొట్టివేస్తూ తుది తీర్పు వెల్లడించింది.

ఇది పేదల విజయం: మంత్రి శ్రీధర్‌బాబు

కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. పేద ప్రజల ఘోషను న్యాయస్థానం అర్థం చేసుకుందన్నారు. కోర్టు తీర్పు వెల్లడించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'అప్పటి భారాస ప్రభుత్వం మాపై అక్రమ కేసులు బనాయించింది. ఘటనా స్థలంలో లేని వ్యక్తుల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చి రాక్షసానందం పొందింది. న్యాయస్థానంపై నమ్మకం ఉంచి 8 ఏళ్లు పోరాటం చేశాం. చివరకు న్యాయమే గెలిచింది' అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# ముఖ్యమంత్రి మార్పు' అంటూ ప్రతిపక్షాల దుష్ప్రచారం


పలు సమీకరణాల వల్లే మంత్రి వర్గ విస్తరణలో జాప్యం జరుగుతోందన్నారు. మంత్రులు అందరం కలిసే ఉన్నామని.. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వక్రీకరించారని చెప్పారు మహేష్ కుమార్ గౌడ్. .సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్ లో కేసు పెడతామన్నారు. సోషల్ మీడియా అసత్య ప్రచారాలపై మధ్య ప్రదేశ్ విధానం అమలు చేస్తామని చెప్పారు. మే 26 , 27 తేదీల్లో పీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాట నడుస్తుందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణమన్నారు. మహిళలకు కాంగ్రెస్ లో ఉన్నంత ప్రాధాన్యత మరే పార్టీలో లేదన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.సీఎం రేవంత్ రెడ్డి వల్లే మంత్రి వర్గ విస్తరణ ఆగిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో సీఎం మార్పు ఖాయమంటూ ఇటీవల బీజేపీ,బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ ఈ వ్యాఖ్యలను ఖండించారు.

మొదటి పేజీ తరువాయి

# స్పోర్ట్స్ డే ఈవెంట్‌లో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్..

తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషిని ఆయన అభినందించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.'మిస్ వరల్డ్ పోటీల ద్వారా ప్రపంచానికి తెలంగాణ సాంస్కృతిక వైభవం, వారసత్వం, సంప్రదాయాలను తెలియజేసే గొప్ప అవకాశం లభించింది. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణలో నిర్వహించడం రాష్ట్రానికే గౌరవం తెచ్చింది. ఈ వేడుకల ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పర్యాటక రంగంలో తన ప్రత్యేకతను చాటిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నా. ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ పోటీల ద్వారా అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం' అని మంత్రి తెలి









# గచ్చిబౌలిలో ఘనంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**రవికుమార్ నాయకత్వంలో బీజేపీ జెండా ఎగురవేస్తాం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

ఈకబురు, శేరిలింగంపల్లి : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి మరబోయిన రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు గచ్చిబౌలి డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రవికుమార్ యాదవ్ కు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక స్పష్టమైన దిశా నిర్దేశకులుగా ఎదుగుతున్నారని అన్నారు. ప్రజల సమస్యల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, పార్టీ అభివృద్ధి పట్ల ఆయన చూపించే నిబద్ధత ఈ తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రవికుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో బీజేపీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రవికుమార్ యాదవ్ నాయకత్వంలో పార్టీ రోజురోజుకు బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ కమిటీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

# టీఎన్జీవో కాలనీలో వైభవంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

ఈకబురు,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో గల శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయజయధ్వనాల మధ్య ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలకు శనివారం తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ టీఎన్జీవో కాలనీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమన్నారు. ఆలయాలు ధర్మ రక్షణకు, మానసిక ప్రశాంతతకు నిలయాలని, వార్షిక బ్రహ్మోత్సవాలను కాలనీవాసులు అందరూ కలిసి నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, టీఎన్జీవో కాలనీ వాసులు సుధాకర్, కారెం రవీందర్ రెడ్డి, విఠల్, కృష్ణ రెడ్డి, హన్మ నాయక్, కృష్ణ మోహన్, సంజీవయ్య తో పాటు భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే గాంధీకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే గాంధీకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## ఇక పాక్‌పై దౌత్యయుద్ధం..
### శశిథరూర్ సహా ఏడుగురు ఎంపీలతో విదేశాలకు బ్రీఫింగ్

**ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు**
**. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ**
**భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత**
**. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం**
**ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పను వివరించడం**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ''ఆపరేషన్ సిందూర్'' పేరుతో పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది.

# హాఫీజ్ పేట్ సర్వే నెంబర్ 79
## ప్రభుత్వ భూమిని కాపాడండి : సీపీఎం



ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి మండల పరిధిలో హాఫీజ్ పేట్ సర్వే నంబర్ 79లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ శేరిలింగంపల్లి సీపీఎం ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. శేరిలింగంపల్లి మండల సీపీఎం కార్యదర్శి సీ. శోభన్, కార్యవర్గ సభ్యులు మాణిక్యం, కే. కృష్ణలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలోని హాఫీజ్ పేట్ సర్వే నెంబర్ 79లో ఉన్న ప్రభుత్వ భూమిలో జరిగిన కబ్జాలను నిర్ధారించిన హైడ్రా అధికారులు గత కొన్ని రోజుల క్రితం కూల్చివేశారన్నారు. హైడ్రా కబ్జాదారులు కూల్చివేసిన కొన్నిరోజుల వ్యవధిలోనే కబ్జాదారులు మళ్లీ కంచేవేశారన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 79 సర్వే నంబర్ లో భూమి ప్రభుత్వానిదని రికార్డులు ఉన్నాయని, కొంతమంది అవినీతి అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలకోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని వసంత కృష్ణ ప్రసాద్ అనే భూభకాసురుడు కబ్జా చేసి అమ్ముకున్నాడన్నారు. ఈ విషయమై వెంటనే స్పందించి ఈ వ్యవహారంపై విచారణ జరిపి కబ్జాదారుల మీద క్రిమినల్ కేసులు పెట్టాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఇప్పటికే నిర్మాణం జరిగిన నిర్మాణాలపై మార్కెట్ రేట్ ప్రకారం డబ్బులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రక్క ప్రభుత్వ పరిపాలన కోసం డబ్బులు లేవని బహిరంగంగా చెబుతున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ సంపద వేల కోట్లు వసంత్ కృష్ణ ప్రసాద్ అనేవ్యక్తి దర్జాగా దోచుకుంటున్నాడని, ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు.

# వలసలదారుల బహిష్కరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు..

ఈ కబురు: వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్‌ను బహిష్కరించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుతగలడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా ఒక పోస్టు పెట్టారు. 'మన దేశంలోకి చట్టవిరుద్ధంగా వచ్చిన వారిని బలవంతంగా పంపడాన్ని అనుమతించమని సుప్రీంకోర్టు ఇప్పుడే తీర్పునిచ్చింది. వారిలో అనేకమంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, నేరస్థులు ఉన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించేందుకు చాలా సంవత్సరాలు పడుతోంది. ఈలోపు వారు దేశంలో అనేక నేరాలకు పాల్పడతారు. ఇది అమెరికన్లకు హాని కలిగిస్తోంది. కోర్టు తీర్పు మరింతమంది నేరస్థులను మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రోత్సహిస్తున్నట్లే అవుతోంది. వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. గత అధ్యక్షుడు జో బైడెన్ లక్షలాది మంది క్రిమినల్స్‌ను అక్రమంగా మన దేశంలోకి రావడానికి అనుమతించారు. వారిని బయటకు పంపిచేందుకు మాత్రం మనం సుదీర్ఘమైన చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. మన దేశాన్ని రక్షించడానికి ప్రయత్నించిన జస్టిస్ అలిటో, జస్టిస్ థామస్‌లకు కృతజ్ఞతలు. ఇది అమెరికాకు చెడ్డ, ప్రమాదకరమైన రోజు' అని ట్రంప్ పేర్కొన్నారు. 1798 నాటి ఏలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను వినియోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్‌ను బహిష్కరించాలని ట్రంప్ ప్రయత్నించారు. ఈ చర్యలకు అక్కడి సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. వారి బహిష్కరణను చట్టబద్ధంగా సవాలు చేయడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని సుప్రీం తీర్పునిచ్చింది. దీనిపైనే ట్రంప్ తాజాగా స్పందించారు.



# మోకాలిపై కూర్చొని దేశాధినేత స్వాగతం.. ఇటలీ ప్రధాని మెలోనీ ఫిదా

ఈ కబురు: అల్బేనియా రాజధాని టిరానాలో ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. అయితే, ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ కి అల్బేనియా దేశాధినేత ఎడీ రమా స్వాగతం పలికిన తీరు ఆసక్తికరంగా మారింది. మోకాలిపై కూర్చొని ఎడీ ఆమెను ఆహ్వానించారు.
మెలోనీ కారు దిగి వేదిక వద్దకు వస్తుండగా.. అల్బేనియా ప్రధాని ఎడీ మోకాలిపై కూర్చొని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన పలికిన ఈ ఆత్మీయ ఆహ్వానానికి మెలోనీ ఫిదా అయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.కాగా.. మెలోనీ తన 'ఇటాలియన్ సిస్టర్' అని చెప్పే ఎడీ రమా ఆమె ఎప్పుడు కన్పించినా సరే ఇలాగే పలకరిస్తారు. ఈ ఏడాది జనవరిలో మెలోనీ పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడీ.. ఆమెకు మోకాలిపై కూర్చొని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చారు. ఇటాలియన్ భాషలో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పుడు కూడా వీరి వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.



# తిరంగా ర్యాలీకి తరలివెళ్లిన మాదాపూర్ బీజేపీ శ్రేణులు



జాతీయ జెండాలు చేతబట్టి మాదాపూర్ లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



జాతీయ జెండాలు చేతబట్టి మాదాపూర్ లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**భారత్ సత్తాను ప్రపంచానికి చాటిన సైన్యం : గంగల రాధాకృష్ణ యాదవ్**

ఈకబురు, శేరిలింగంపల్లి : ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు నగరంలోని ట్యాంక్ బండ్ మీద చేపట్టిన తిరంగా ర్యాలీకి మాదాపూర్ డివిజన్ బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మాదాపూర్ డివిజన్ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి డివిజన్ పరిధిలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జాతీయ జెండాను చేతబట్టి భారత్ మాతాకీ జై నినాదాలతో డివిజన్ మొత్తం పర్యటించిన అనంతరం ట్యాంక్ బండ్ తిరంగా ర్యాలీకి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి బదులుగా భారత సైన్యం పాకిస్తాన్ మీద చేపట్టిన దాడులు మన దేశ సత్తాను ప్రపంచానికి చాటాయని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో నిర్వహించిన ఈ దాడుల్లో ఉగ్ర స్థావరాలను పూర్తిగా మట్టు పెట్టడంతో పాటు పాకిస్తాన్ వైమానిక స్థావరాలను కోలుకోలేని దెబ్బతీశారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి యావత్ దేశం సంతోషం వ్యక్తం చేస్తుందని, మన దేశ సైన్యానికి అండగా దేశ ప్రజలందరూ ఉన్నారని తెలిపేందుకే తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. మాదాపూర్ లోని న్యాక్ నుంచి మెటల్ చార్మినార్ వరకు కొనసాగిన ర్యాలీలో వేణుగోపాల్ రెడ్డి ,శివ యాదవ్ ,ఆనంద్ ,సుమన్ నాయక్ ,శీను నాయక్ ,కృష్ణ గౌడ్ ,వి నరసింహ యాదవ్, కురుమయ్య, పవన్ ,బాలు నాయక్ ,జయదేవ్ తివారి ,నరేష్ రెడ్డి ,జగన్ యాదవ్ ,సూర్యవంశం ,లింగ స్వామి ,మల్లీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అవును.. భారత్ క్షిపణుల దెబ్బ మాకు తగిలింది: పాక్ ప్రధాని

శత్రువుల కీలక వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వస్తోన్న పాక్ .. తాజాగా దాన్ని అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు.శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ షెహబాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మే 910 మధ్య రాత్రి సమయంలో రావిల్పిండిలోని నూర్ ఖాన్ సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.''ఆ రోజు తెల్లవారుజామున ప్రార్థనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లా. నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లా. రెండు సార్లు మోగింది. ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్‌లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని మునీర్ తెలిపారు'' అంటూ షెహబాజ్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూదిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గొదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటికొచ్చింది. పాక్ వాయుసేనకు చెందిన దాదాపు ఐదోవంతు మౌలిక వసతులు, ఫైటర్ జెట్లు భారత్ దాడిలో ధ్వంసమైనట్లు సమాచారం.

# నీట్ ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

ఈ కబురు: 202526 విద్యా సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకై జాతీయస్థాయిలో మే 4వ తేదీన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ యూజీ 2025 ఎంట్రన్స్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసింది. సుమారు 23 లక్షల మంది విద్యార్థులు అప్లై చేసుకోగా 20.8 లక్షలకు పైగా విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. త్వరలోనే నీట్ యూజీ 2025 ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా.. మద్రాస్ హైకోర్టు ఫలితాలను ఆపాలంటూ స్టే విధించింది. దీంతో నీట్ రిజల్ట్స్ విడుదలకు బ్రేక్ పడినట్లయింది. తదుపరి విచారణను కోర్టు జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా నీట్ ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.నీట్ పరీక్షా కేంద్రాల్లోని ఒక చోట విద్యుత్ సరఫరా ఆగిపోవడం వల్ల జరిగిన వివాదం కారణంగా నీట్ ఫలితాలను ఆపాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. తమ పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల వెలుతురు సరిగా లేకుండానే పరీక్ష రాయాల్సి వచ్చిందని, విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని 13 మంది విద్యార్థులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. పరీక్ష ప్రక్రియ, నిజాయితీ, సమగ్రతలపై పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు.



# బాయ్‌కాట్ తుర్కియే.. అజియో, మింత్రాలో ఆ బ్రాండ్ల విక్రయాలు బంద్




**భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తుర్కియే బ్రాండ్లను నిషేధించాలంటూ ప్రచారం ఊపందుకుంది. ఈ తరుణంలో టర్కీ తయారుచేసే వస్త్రాలను ప్రముఖ రిటైల్ సంస్థలు నిలిపివేశాయి.**

పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే దేశంపై భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి. ఆ దేశానికి చెందిన ఉత్పత్తులను బహిష్కరించాలని 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆన్‌లైన్ రిటైల్ సంస్థలు మింత్రా, అజియో.. ఆ దేశ బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాయి. ఆయా ప్లాట్‌ఫామ్‌లలో అక్కడి బ్రాండెడ్ దుస్తులను చూపించడం ఆపేశాయి.


బాయ్‌కాట్ తుర్కియే నినాదం జోరందుకున్న క్రమంలో వ్యాపారులు ఆ దేశంతో వర్తక, వ్యాపారాలను నిలిపేస్తున్నారు. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మింత్రా అధికారి వెల్లడించారు. రిలయన్స్ కూడా తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ అజియోలో విక్రయిస్తున్న కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి తుర్కిష్ దుస్తుల బ్రాండ్ల అమ్మకాల్ని ఆపేసింది. ఆ దేశంలో సంస్థ కార్యాలయాన్ని కూడా మూసివేసినట్లు రిలయన్స్‌కు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు.

తుర్కియేతో తెంచేసుకుందాం

పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచిన తుర్కియే, అజర్‌బైజాన్ దేశాలతో పర్యాటకం సహా అన్నిరకాల వ్యాపార సంబంధాలు తెంచుకోవాలని దేశీయ వర్గాలు ఇప్పటికే నిర్ణయించాయి. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) సైతం ఆ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించింది. భారత ఎగుమతిదార్లు, దిగుమతిదార్లు, వ్యాపార వర్గాలు సైతం ఆ రెండు దేశాల్లోని కంపెనీలతో ఎటువంటి సంబంధాలూ పెట్టుకోరని తెలిపింది. విమానాశ్రయాల్లో భద్రతా పరమైన సేవలందిస్తున్న తుర్కియే సంస్థ సెలెబీ ఏవియేషన్‌కు సెక్యూరిటీ క్లియరెన్స్‌ను ఇదివరకే కేంద్రం రద్దు చేసింది. దీంతో ఇస్తాంబుల్‌లో కంపెనీ షేర్లు క్రమంగా పతనమవుతున్నాయి.

# తుర్కియేతో తెంచేసుకుందాం





**మనదేశంలో మారణకాండకు పాల్పడిన తీవ్రవాదుల పీచమణించేందుకు పాకిస్థాన్‌పై మనదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే దేశంపై భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి.**

వాణిజ్య బంధాలపై జీజేసీ కెయిట్ డిమాండ్

తుర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో లీజు వద్దన్న ఎయిరిండియా

దిల్లీ: మనదేశంలో మారణకాండకు పాల్పడిన తీవ్రవాదుల పీచమణించేందుకు పాకిస్థాన్‌పై మనదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే దేశంపై భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధికం మనదేశానికి మద్దతు పలుకగా, ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్‌బైజాన్ మాత్రం పాకిస్థాన్‌కు మద్ద తు గా నిలిచాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలు తెంచుకోవాలని దేశీయ వర్గాలు నిర్ణయించాయి.

స్పష్టమైన సందేశం పంపాలి: రత్నాభరణాల మండలి

తుర్కియే, అజర్‌బైజాన్ దేశాలతో అన్ని వ్యాపార లావాదేవీలను రద్దు చేసుకోవాలని అఖిల భారత రత్నాభరణాల దేశీయ మండలి (జీజేసీ) కోరింది. 'దేశ సమగ్రతకు భారత రత్నాభరణాల రంగం మద్దతుగా నిలుస్తుంది. తుర్కియే, అజర్‌బైజాన్‌తో ఉన్న అన్ని లావాదేవీలను ప్రతి ఆభరణ తయారీదారు, ట్రేడరు, టోకువర్తకులు నిలిపివేయాలని పిలుపునిస్తున్నామ'ని జీజేసీ ఛైర్మన్ రాజేశ్ రోక్డే పేర్కొన్నారు. వాణిజ్యాన్ని నిలిపేయడం ద్వారా ఒక స్పష్టమైన సందేశం పంపాలన్నదే తమ లక్ష్యమన్నారు.

ఆ దేశ కంపెనీలతో సంబంధం వద్దు: వ్యాపారుల సమాఖ్య

ఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) సైతం ఆ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించింది. తుర్కియే, అజర్‌బైజాన్ వస్తువులపై దేశవ్యాప్త నిషేధం కూడా ఇందులో భాగమేనని తెలిపింది. ఆ రెండు దేశాల నుంచి మన ట్రేడర్లు ఎటువంటి దిగుమతులూ చేసుకోరని స్పష్టం చేసింది. భారత ఎగుమతిదార్లు, దిగుమతిదార్లు, వ్యాపార వర్గాలు సైతం ఆ రెండు దేశాల్లోని కంపెనీలతో ఎటువంటి సంబంధాలూ పెట్టుకోరని తెలిపింది. ఆ మేరకు ఒక మెమొరాండంను వాణిజ్య, పరిశ్రమల శాఖ, విదేశీ వ్యవహారాల శాఖకు సమర్పించనుంది. ఈ రెండు దేశాల్లో చిత్రీకరణ జరిపే భారతీయ సినిమాలనూ వ్యాపార వర్గాలు దూరం పెడతాయని.. అందువల్ల కార్పొరేట్ సంస్థలు అక్కడ ఎటువంటి సినిమాలూ తీయరాదని తెలిపాయి.

తుర్కిష్ విమానాలు మనకొద్దు

తుర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కుదుర్చుకున్న లీజింగ్ ఒప్పందాన్ని నిలిపేయాలని భారత అధికార్లను ఎయిరిండియా కోరుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలిచిన సమయంలో.. విమానయాన భద్రత వ్యాపార పరంగా ఈ లీజు ప్రభావం చూపగలదని ఎయిరిండియా వివరించినట్లు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. 2023లో కుదిరిన ఈ ఒప్పందం కింద దిల్లీముంబయిఇస్తాంబుల్ మార్గంలో తుర్కిష్ ఎయిర్‌లైన్స్ రెండు విమానాలను, కొంత మంది సిబ్బందిని ఇస్తోంది. దీనివల్ల ఆ దేశ పర్యాటకానికి ఊతం లభిస్తోంది. ఈ పరిణామాలపై పౌర విమానయాన శాఖ, ఎయిరిండియా, తుర్కిష్ ఎయిర్‌లైన్స్ స్పందించలేదు.

202425 ఏప్రిల్ ఫిబ్రవరి మధ్య భారత్ నుంచి తుర్కియేకు ఎగుమతులు 5.2 బి.డాలర్లు (రూ.45,000 కోట్లు)గా ఉన్నాయి. మనదేశ మొత్తం ఎగుమతులు 437 బి.డాలర్లలో ఇవి 1.5 శాతానికి సమానం. ఇదేకాలంలో తుర్కియే నుంచి దిగుమతులు 2.84 బి.డాలర్లుగా ఉన్నాయి. మనదేశ మొత్తం దిగుమతులు 720 బి.డాలర్లలో ఇవి 0.5 శాతం. 202425 ఏప్రిల్‌ఫిబ్రవరి మధ్య అజర్‌బైజాన్‌కు మన ఎగుమతులు 86.07 మి.డాలర్లు మాత్రమే. మన మొత్తం ఎగుమతుల్లో ఇవి 0.02 శాతానికి సమానం. అజర్‌బైజాన్ నుంచి 0.0002 శాతానికి సమానమైన 1.93 బి.డాలర్ల దిగుమతులు వచ్చాయి. తుర్కియే మార్బుల్స్, యాపిళ్లు, బంగారం, సిమెంట్, రసాయనాలు, సహజ ముత్యాలు, ఉక్కు దిగుమతి చేసుకుంటున్నాం. అజర్‌బైజాన్ నుంచి రసాయనాలు, సుగంధ ద్రవ్యాలు, తోళ్లు దిగుమతి అవుతున్నాయి.

సెలెబికి భారత్‌లో 10,000 మందికి పైగా సిబ్బంది

ఇప్పటికే దేశంలోని ముంబయి, దిల్లీ, హైదరాబాద్, కోచి, కన్నూర్, బెంగళూరు, గోవా, అహ్మదాబాద్ విమానాశ్రయాల్లో బహుళ సేవలు అందిస్తున్న తుర్కియే కంపెనీ అనుబంధ సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు అనుమతులను భద్రతా కారణాలతో మనదేశం రద్దుచేసింది. ఈ కంపెనీకి మనదేశంలో 10,000 మందికి పైగా సిబ్బంది ఉన్నారు. ఇప్పుడు వీరి స్థానంలో ప్రభుత్వరంగ ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్, ఏఐశాట్స్, బర్డ్ వరల్డ్‌వైడ్ ఫ్లైట్ సర్వీసెస్, ఇండో థాయ్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వంటి సంస్థల సిబ్బంది కార్యకలాపాలు చూస్తున్నారు. ఇందుకోసం విమానాశ్రయాల పాసులను వారికి మంజూరు చేశారు కూడా.

# ఐపీఓ క్యాలెండర్.. 5 సబ్‌స్క్రిప్షన్లు, 3 లిస్టింగ్‌లు




**వచ్చే వారంలో నిధుల సమీకరణ కోసం 5 సంస్థలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. 3 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.**

దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కాస్త తగ్గింది. మే నెలలో ఇప్పటివరకు మెయిన్ బోర్డ్ నుంచి ఒక్క కంపెనీ పబ్లిక్ ఇష్యూకి రాలేదు. కేవలం ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి మాత్రమే పలు సంస్థలు ఐపీఓకి వచ్చాయి. అయితే వచ్చే వారంలో మెయిన్ బోర్డ్ నుంచి రెండు సంస్థలు ఐపీఓకు రానున్నాయి. వాటితో పాటు ఎస్ఎంఈ విభాగం నుంచి మూడు కంపెనీలు దలాల్ స్ట్రీట్‌లో సందడి చేయనున్నాయి.

బోరోనా వీవ్స్

గుజరాత్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ తయారీ సంస్థ బోరోనా వీవ్స్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. దీని సబ్‌స్క్రిప్షన్ మే 20న ప్రారంభం కానుంది. ఈ ఇష్యూను తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనున్నారు. ఇందులోభాగంగా మొత్తం రూ.144.89 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.205 216గా కంపెనీ నిర్ణయించింది. దీని సబ్‌స్క్రిప్షన్ మార్చి 22తో ముగుస్తుంది. మే 27న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కానున్నాయి. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుక్ రన్నింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

బెల్రిస్ ఇండస్ట్రీస్ ఐపీఓ

ప్రధాన బోర్డ్ నుంచి వస్తున్న అరిస్ఇన్ఫ్రా బెల్రిస్ ఇండస్ట్రీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ మే 21న ప్రారంభం కానుంది. ఈ ఐపీఓ స్టాక్ మార్కెట్ నుంచి రూ.2,150 కోట్ల నిధులను సమీకరించబోతోంది. ఇష్యూలో భాగంగా 23.89 కోట్ల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి తాజా షేర్లు జారీ ద్వారా జరగనుంది. ఇష్యూ ధర రూ.8590 గా కంపెనీ నిర్ణయించింది. మే 28న ఇది దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ కానుంది. యాక్సిస్ క్యాపిటల్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, క్యాపిటల్ మార్కెట్స్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, జెఫ్రీస్ ఇండియా బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు.బాయ్‌కాట్ తుర్కియే.. అజియో, మింత్రాలో ఆ బ్రాండ్ల విక్రయాలు బంద్

ఎస్ఎంఈ ఐపీఓలు

ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్న విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఐపీఓ ద్వారా రూ.40.66 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 56.47 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. బిడ్డింగ్ విండో మే20న ప్రారంభమై 23న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ. 72గా ప్రకటించింది. రూ.25.66 కోట్లు సమీకరించాలనే లక్షంతో ఎస్ఎంఈ విభాగం నుంచి డార్ క్రెడిట్ అండ్ క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఐపీఓలో భాగంగా 42.76 లక్షల షేర్లు జారీ చేయనుంది. సబ్‌స్క్రిప్షన్ మే21న ప్రారంభమై 23న ముగుస్తుంది. మే 28న మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. యూనిఫైడ్ డేటాటెక్ ఐపీఓ ద్వారా రూ.144.47 కోట్లు సమీకరించాలని చూస్తోంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 52.92 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. బిడ్డింగ్ విండో మే22న ప్రారంభమై 26న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.260273గా ప్రకటించింది. ఇక లిస్టింగ్ విషయానికొస్తే.. వర్చువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ మే19, ఇంటిగ్రిటీ ఇన్‌ఫ్రాబుల్డ్ డెవలపర్స్ మే20, అక్రిషన్ ఫార్మాస్యూటికల్స్ మే 21న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి.

# ట్రంప్ నోట మళ్లీ అదే పాట.. జీరో టారిఫ్‌లపై వ్యాఖ్యలు



**అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే చాలారకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని ట్రంప్ మరోసారి ప్రస్తావించారు.**

జీరో టారిఫ్‌ల విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే చాలారకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి పునరుద్ఘాటించారు. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే ఈ వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి అని మరోమారు వ్యాఖ్యానించారు. తమ దేశం నుంచి దిగుమతి చేసేకొనే వస్తువులపై సుంకాల్ని 100 శాతం తగ్గించడానికి భారత్ అంగీకరించిందన్నారు. ఇక భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి తొందరలేదని.. తమతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

ఇదిలాఉండగా ఇప్పటికే ట్రంప్ వ్యాఖ్యలపై జైశంకర్ స్పందించారు. ''రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయి. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలి. అది జరిగేవరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటే అవుతుంది'' అని ట్రంప్ ప్రస్తావన లేకుండా మంత్రి మాట్లాడిన విషయం తెలిసిందే. **

# విలువ జోడించిన ఉత్పత్తుల్లో హెరిటేజ్ జోరు

**హెరిటేజ్ ఫుడ్స్ మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. ఏకీకృత ఖాతాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.4,134.6 కోట్ల ఆదాయంపై రూ.188.3 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది.**

దేశీయంగా టాప్ 5 బ్రాండ్లలో స్థానం

హైదరాబాద్: హెరిటేజ్ ఫుడ్స్ మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. ఏకీకృత ఖాతాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరం (202425)లో రూ.4,134.6 కోట్ల ఆదాయంపై రూ.188.3 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 202324తో పోల్చితే ఆదాయం 9%, నికరలాభం 77% వృద్ధి చెందాయి. గత ఆర్థిక సంవత్సరానికి ఎబిటా (వడ్డీ, పన్ను, తరుగుదల, ఇతర కేటాయింపుల కంటే ముందు ఆదాయం) రూ.331 కోట్లు, ఎబిటా మార్జిన్ 8% నమోదయ్యాయి. పెరుగు, పన్నీరు విభాగాల్లో అందిస్తున్న 'విలువ జోడించిన ఉత్పత్తుల'తో బహుముఖంగా విస్తరించి ఈ విభాగంలో దేశీయంగా టాప్5 బ్రాండ్లలో స్థానం సంపాదించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ వెల్లడించింది. 202324తో పోల్చినప్పుడు 202425లో పాల సేకరణ 10.4% పెరిగిందని.. రోజుకు 17.2 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తున్నట్లు వెల్లడించింది. ఫ్రెంచి కంపెనీ అయిన నొవాండై లిమిటెడ్‌తో కలిసి హెరిటేజ్ ఫుడ్స్ ఏర్పాటు చేసిన సంయుక్త సంస్థలో హెరిటేజ్ ఫుడ్స్ తన వాటా పెంచుకుంది. సంయుక్త కంపెనీలో అదనంగా 71 లక్షల షేర్లు కొనుగోలు చేయడంతో, హెరిటేజ్ ఫుడ్స్ వాటా 94.40 శాతానికి పెరుగుతోంది. నష్టాల్లో ఉన్న ఈ సంస్థ వ్యాపార కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించి లాభాల బాట పట్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు హెరిటేజ్ ఫుడ్స్ పేర్కొంది.

Heritage
HEALTH AND HAPPINESS



## 'థగ్ లైఫ్' ట్రైలర్ పైనే అందరి కళ్ళు.. టైం ఫిక్స్!

'థగ్ లైఫ్' ట్రైలర్ పైనే అందరి కళ్ళు.. టైం ఫిక్స్! యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా లెజెండరీ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన అవైటెడ్ సినిమానే 'థగ్ లైఫ్'. మరి ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ చిత్రంలో కమల్ సహా త్రిష, శింబు ఇంకా అనేకమంది టాలెంటెడ్ నటులు భాగం కాగా ఈ చిత్రం ప్రమోషన్స్ ఇపుడు ఓ రేంజ్ లో జరుగుతున్నాయి. అయితే ఈ చిత్రం కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి సహా ఈ స్పెషల్ కాంబినేషన్ కోసం చూస్తున్న జెనరల్ ఆడియెన్స్ కి ఒక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇపుడు వరకు వచ్చిన పాటలు, టీజర్స్ తో సినిమా నేపథ్యం ఇతర అంశాలు గోప్యంగానే ఉన్నాయి. ఇవన్నీ ట్రైలర్ చూస్తే తప్ప ఒక క్లారిటీ వచ్చేలా లేదు. అందుకే ఈ ట్రైలర్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఫైనల్ గా ఈ ట్రైలర్ రిలీజ్ కి టైం లాక్ అయ్యింది. ఈరోజు మే 17 సాయంత్రం 5 గంటలకి ట్రైలర్ ని విడుదల చేస్తున్నట్టుగా ఇపుడు మేకర్స్ అనౌన్స్ చేసేసారు. అన్ని భాషల్లో కూడా ఇదే సమయానికి ట్రైలర్ రానుంది. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్ అలాగే మద్రాస్ టాకీస్ వారు నిర్మాణం వహించారు. జూన్ 5న ఈ చిత్రం విడుదల కాబోతుంది.

# చాలా గ్యాప్ తర్వాత ..



టాలీవుడ్లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అనుకోకుండా ఒక రోజు, 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్గా టాలీవుడ్లో స్టార్డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమానులకు సర్ప్రైజ్గా నిలిచింది. ఆమె ఈ ఫోటోలో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్లో అద్భుతంగా కనిపించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టుకుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరుకుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్గా నిలిచింది.




## మే20న ఎన్టీఆర్ మూవీ స్పెషల్ గ్లింప్స్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఇప్పుడు చేస్తున్న భారీ చిత్రాల్లో తన మాస్ ని మ్యాచ్ చేసే దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ కూడా ఒకటి. అయితే దీనిపై నెక్స్ట్ లెవెల్ హైప్ నెలకొనగా ఈ షూటింగ్ కూడా ఇపుడు ప్లాన్డ్ గా కొనసాగుతుంది. అయితే ఈ చిత్రం నుంచి రానున్న మే 20 ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా స్పెషల్ గ్లింప్స్ ఉండొచ్చు అని టాక్ వచ్చింది. కానీ ఇపుడు ఈ ట్రీట్ ఉండకపోవచ్చట. కేవలం ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రమే ఆరోజు రివీల్ చేసే ఛాన్స్ ఉందట. ఎందుకంటే ఆల్రెడీ వార్ 2 నుంచి టీజర్ కన్ఫర్మ్ కావడంతో ఆరోజున నీల్ ప్రాజెక్ట్ నుంచి పోస్టర్ మాత్రమే వస్తుంది అని తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్ లో ఎన్టీఆర్ లుక్ ఎలా ఉండబోతుందో చూడాలి మరి. ప్రస్తుతం అయితే తారక్ అభిమానులు ఆ బిగ్ డే కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## హరిహర వీరమల్లు విడుదలకు సిద్ధం.. ఫ్యాన్స్ ఖుషీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వెళ్లాక సినిమాల మీద ఫోకస్ తగ్గించాడు. అయినప్పటికీ అతడి అభిమానులు పవన్ నుంచి ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. క్రిష్ పవన్ కల్యాణ్ కాంబోలో తెరకెక్కుతున్న హరిహరవీరమల్లు మీద భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా విడుదలలో జాప్యం జరుగుతోంది. ఎట్టకేలకు సినిమా విడుదలకు సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఐదేళ్ల కితం స్టార్ట్ అయ్యిన ఈ సినిమా ఎట్టకేలకు విడుదలకి సిద్ధం అయ్యింది. ఇన్ని రోజులు పవన్ అభిమానుల్లోనే కొంచెం అటు ఇటుగా ఈ సినిమా హైప్ ఉండగా ఇప్పుడు అవేమి కాదు అందరిలోనూ మంచి ఎగ్జైట్మెంట్ స్టార్ట్ అయ్యింది. ఈసారి సినిమా రావడం అనేది పక్కా అనే మాటతో పాటుగా పవన్ కల్యాణ్ డిప్యూటీ సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు కావడంతో ఇది యావత్తు రెండు తెలుగు రాష్ట్రాల పవన్ కళ్యాణ్ అభిమానుల్లో మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. దీనితో ఆరోజు మాత్రం వారు పెద్ద పండుగ లానే జరుపుకోనున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సో ఇలా మళ్లీ హరిహర వీరమల్లు పై హైప్ నెమ్మదిగా పెరిగిపోతూ వస్తుంది.



## 9నెలల్లో 42 కేజీలు తగ్గిన స్టార్ హీరో



తళా ది గ్రేట్. అతడు అనుకున్నది సాధించుకోవడంలో ఎప్పుడూ ముందుంటాడు. ఇటీవల 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో హిట్టు కొట్టాడు. అంతకుముందే మోటార్ కార్ రేసింగ్లో వరుస విజయాలతో సత్తా చాటాడు. సినిమాల్లో నటిస్తూనే, రేసింగ్ లో తన అభిరుచి మేరకు రాణిస్తున్నాడు. రెండు పడవల పయనాన్ని సజావుగా సాగిస్తున్నాడు. ఆసక్తికరంగా ఇప్పుడు అతడు తన వెయిట్ లాస్ జర్నీ గురించి చెప్పిన కొన్ని సంగతులు ఆశ్చర్యపరుస్తున్నాయి. తళా అజిత్ కేవలం 7 నెలల్లోనే 42 కేజీల బరువు తగ్గడం వెనక తాను పాటించిన టిప్స్ ని అభిమానుల కోసం షేర్ చేసాడు. మోటార్ రేసింగ్ కోసం పని చేయడం అంటే ఆత్మతో పని చేయాల్సి ఉంటుందని, కఠినమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పిన అజిత్, దానికోసం ముందు ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని అనుకున్నాడట. అనుకున్నదే తడవుగా అతడు ఆహార నియమాల్ని, అలవాట్లను మార్చుకున్నాడు. శాఖాహారం తిన్నాడు. కనీస మాత్రంగా మాంసాహారం ముట్టలేదు. మద్యం మానేశాడు. నిరంతరం ఈత, సైక్లింగ్ వంటి వ్యాయామాలు చేసాడు. కఠోరంగా శ్రమించాక అతడి బరువు ఏకంగా 42 కేజీలు తగ్గిపోయిందని చెప్పాడు. 'నేను శారీరకంగా ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన ప్రతిదీ చేస్తున్నాను. సుదూర రేసులు చాలా సవాలుతో కూడుకున్నవి. విజయం సాధించాలంటే, నేను నా హృదయాన్ని, ఆత్మను రేసింగ్కు అంకితం చేయాలి. నేను ఇప్పుడు చేస్తున్నది అదే!' అని అజిత్ చెప్పాడు.



## కమెడియన్ ప్రవీణ్ 'బకాసుర రెస్టారెంట్' ట్రైలర్ రిలీజ్

కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్. వైవా హర్ష టైటిల్ రోల్లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ , షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు మారుతి ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ "భకాసుర రెస్టారెంట్ త్వరలో మీ ముందుకు రాబోతుంది. మా ట్రైలర్ మారుతి గారి చేతుల మీదుగా విడుదల కావడం హ్యాపీగా ఉంది. ఆయన దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రం నా కెరీర్ సెట్ కావడానికి ఎంతో ఉపయోగపడింది. ఈ రోజు మరోసారి ఆయన నా సినిమా ట్రైలర్కు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా కృతజ్ఞతలు.' అన్నారు.

## 'దెయ్యం దిద్దిన కాపురం' అంటున్న సమంత!

చాలా కాలం తర్వాత స్టార్ హీరోయిన్ సమంత తన తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా చేసిన ఆమె తాజా సినిమానే "శుభం". యువ నటీనటులు హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపుడిలు నటించిన ఈ చిత్రం సమంతకి ఒక క్లీన్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా సక్సెస్ మీట్ లో ఓ ఇంట్రెస్టింగ్ అంశం సమంత రివీల్ చేసింది. ఈ చిత్రానికి శుభం అనే టైటిల్ కంటే ముందు దెయ్యం దిద్దిన కాపురం అనే టైటిల్ ని అనుకున్నట్టుగా తెలిపింది. సినిమాలో కూడా జరిగేది అదే కనుక ఈ టైటిల్ కూడా పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. కానీ ఒక అర్థవంతమైన ఎండింగ్ ఈ సినిమాలో ఉంది కాబట్టి శుభం అనే టైటిల్ కూడా పర్ఫెక్ట్ గా సూట్ అయ్యింది. ఇలా మరో ఇంట్రెస్టింగ్ టైటిల్ ఇపుడు ఈ సినిమాపై బయటకి వచ్చింది.

# గిల్ క్రిస్ట్ ఆల్ టైమ్ ఐపీఎల్ ప్లేయింగ్ ఎలెవన్.. కోహ్లికి నో ఛాన్స్



ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ తన ఆల్ టైమ్ ఐపీఎల్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించాడు. అయితే తన ఎంచుకున్న జట్టులో కేవలం ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న ప్లేయర్లకు మాత్రమే గిల్‌క్రిస్ట్ అవకాశమిచ్చాడు. ఈ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎక్కువగా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఎందుకంటే ఈ రెండు ఫ్రాంచైజీలు చెరో ఐదు సార్లు ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడాయి. ఈ జట్టుకు కెప్టెన్‌గా సీఎస్‌కే దిగ్గజం ఎంఎస్ ధోనిని గిల్ ఎంపిక చేశాడు. ధోనితో పాటుగా సీఎస్‌కే లెజెండ్స్ సురేష్ రైనా, రవీంద్ర జడేజాలు ఉన్నారు. అదేవిధంగా ముంబై ఇండియన్స్ నుంచి ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన కెప్టెన్ రోహిత్ శర్మ, విధ్వంసకర బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్, విండీస్ మాజీ కెప్టెన్ కీరన్ పొలార్డ్, డేంజరస్ పేస్ ద్వయం లసిత్ మలింగ,జస్ప్రీత్ బుమ్రాలకు అతడు ఛాన్స్ ఇచ్చాడు. ఇక రెండు సార్లు ఛాంపియన్ కేకేఆర్ నుంచి సునీల్ నరైన్‌కు మాత్రమే చోటు దక్కింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి డేవిడ్ వార్నర్, భువనేశ్వర్ కుమార్‌ను గిల్ క్రిస్ట్ ఎంపిక చేశాడు. అయితే ఆర్సీబీ టైటిల్ గెలవకపోవడంతో ఈ జట్టులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి చోటు దక్కలేదు. కాగా భారత్‌పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో వాయిదా పడిన ఐపీఎల్ 2025 సీజన్ తిరిగి మే 17 నుంచి ప్రారంభం కానుంది.

గిల్ క్రిస్ట్ ఆల్ టైమ్ ఐపీఎల్ ప్లేయింగ్ ఎలెవన్
ఎంఎస్ ధోని (కెప్టెన్), రోహిత్ శర్మ, డేవిడ్ వార్నర్, సురేష్ రైనా, సూర్యకుమార్ యాదవ్, కీరన్ పొలార్డ్, సునీల్ నరైన్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, లసిత్ మలింగ, భువనేశ్వర్ కుమార్

# ఆర్సీబీ ఫైనల్‌కు వెళ్తే భారత్‌కు వస్తా: ఏబీ డివిలియర్స్



**ఐపీఎల్-2025లోరాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. గత రెండు మూడు సీజన్‌లతో పోలిస్తే ఈ ఏడాది మాత్రం ఆర్సీబీ అందరి అంచనాలకు భిన్నంగా వరుస విజయాలతో దూసుకుపోతుంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పాటిదార్ సేన దుమ్ములేపుతోంది.**


బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్, పాటిదార్ చెలరేగుతుంటే.. బౌలింగ్‌లో జోష్ హాజిల్‌వుడ్, కృనాల్ పాండ్యా,భువనేశ్వర్ కుమార్ వంటి వారు అదరగొడుతున్నారు. ఈ క్రమంలో బెంగళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరేందుకు అడుగు దూరంలో నిలిచింది.

ఈ ఏడాది సీజన్‌లో ఆర్సీబీకి ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇందులో ఒక మ్యాచ్‌లో గెలిచినా చాలు ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, ఆర్సీబీ దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆసక్తికర ప్రకటన చేశాడు. ఈ ఏడాది సీజన్‌లో ఆర్సీబీ ఫైనల్స్‌కు చేరుకుంటే తను ఆ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు భారత్‌కు వస్తానని డివిలియర్స్ వాగ్ధానం చేశాడు.

"ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంటే, నేను ఆ స్టేడియంలో కచ్చితంగా ఉంటాను. విరాట్ కోహ్లితో కలిసి ఐపీఎల్ ట్రోఫీని అందుకోవడం కంటే నాకు గొప్ప అనుభూతి అంటూ మరొకటి ఉండదు. ఆర్సీబీ చాలా ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ కోసం ప్రయత్నిస్తోంది" అంటూ డివిలియర్స్ ఓ వీడియో రిలీజ్ చేశాడు.

కాగా ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన ఏబీ డివిలియర్స్.. 2011లో ఏబీ డివిలియర్స్ ఆర్‌సీబీ జట్టులో చేరాడు. ఆ తర్వాత రిటైర్ అయ్యే వరకు 11 సీజన్ల పాటు ఈ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించాడు. విరాట్ కోహ్లికి, ఏబీడీకి మంచి స్నేహ బంధం ఉంది.

# కోల్‌కతా ఆశలపై నీళ్లు.. బెంగళూరుతో మ్యాచ్ వర్షార్పణం




**బెంగళూరు, కోల్‌కతా మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.**

బెంగళూరు: తొమ్మిది రోజుల తర్వాత ఐపీఎల్ 2025 పునఃప్రారంభం కావడంతో మళ్లీ ధనాధన్ వినోదాన్ని ఆస్వాదిద్దామనుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ ,కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షార్పణం అయింది. కనీసం టాస్ కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ ముందే అంచనా వేయగా.. అందుకు తగ్గట్టుగానే సాయంత్రం నుంచి వర్షం మొదలైంది. తొలుత చిన్నపాటి జల్లుగా మొదలై క్రమంగా జోరందుకుంది. తర్వాత వరుణుడు కొద్దిసేపు శాంతించడంతో మ్యాచ్ నిర్వహణకు వీలుగా మైదానాన్ని సిద్ధం చేయడానికి సిబ్బంది రంగంలోకి దిగారు. అయితే, కాసేపటికే మళ్లీ వాన మొదలైంది. వర్షం తగ్గితే కనీసం 5 ఓవర్ల మ్యాచ్‌నైనా నిర్వహించాలని చూశారు. కానీ, ఎడతెరిపి లేకుండా వాన కురువడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

**కోల్‌కతా ఔట్**

ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలనుకున్న కోల్‌కతా ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న కేకేఆర్ ఈ మ్యాచ్ రద్దవడంతో లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. ప్రస్తుతం కేకేఆర్ 13 మ్యాచ్‌లు ఆడి 12 పాయింట్లతో ఉంది. చివరి లీగ్ మ్యాచ్‌లో (హైదరాబాద్‌తో) గెలిచినా కోల్‌కతాకు పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇక, కేకేఆర్‌పై గెలిచి అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుందామనుకున్న ఆర్సీబీకి నిరాశే ఎదురైంది. అయితే, 12 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న బెంగళూరు.. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో ఓడినా ప్లే ఆఫ్స్‌కు చేరేందుకు ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆర్సీబీ అగ్రస్థానంలో ఉంది.

# చిన్నస్వామి స్టేడియంలో .. అంతా కోహ్లి మయం..

విరాట్ కోహ్లీకి ఘన వీడ్కోలు ఇచ్చేందుకు అతడి ఫ్యాన్స్ సిద్ధమవుతున్నారు. ఇటీవలే కోహ్లీ టెస్టు ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. దీంతో అతడు ఈ ఫార్మాట్‌కు చేసిన సేవలకు గుర్తుగా.. స్టేడియానికి వైట్ జెర్సీ ధరించి రావాలని కోహ్లీ ఫ్యాన్స్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించారు. ఈ ప్రచారానికి అనూహ్య స్పందన వచ్చింది. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం కానుండగా చిన్నస్వామి పరిసరాల్లో పెద్ద సంఖ్యలో వైట్ జెర్సీను దర్శమిస్తున్నాయి.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ పునః ప్రారంభం నేపథ్యంలో... విరాట్ కోహ్లీకి అరుదైన గౌరవం దక్కింది. శనివారం రోజున రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ కేకేఆర్ మధ్య మ్యాచ్ జరగాల్సిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ కు వర్షం అడ్డంకిగా మారింది. ఇలాంటి నేపథ్యంలోనే... చిన్నస్వామి స్టేడియంపై నుంచి తెల్లటి పావురాలు ఒకసారిగా ప్రత్యక్షమయ్యాయి.
స్టేడియం చుట్టూ ఒక రౌండ్ వేసి వెళ్లిపోయాయి. అయితే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో... తెల్లటి పావురాలు కూడా వచ్చి, తమ వంతుగా కోహ్లీకి సెండ్ ఆఫ్ ఇచ్చేందుకు చిన్నస్వామి స్టేడియానికి పావురాలు వచ్చాయని కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ కోసమే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం ఇలా పావురాలను ఎగురవేసిందని మరికొంతమంది కామెంట్స్ చేస్తున్నారు.

మొత్తానికి వర్షం కొడుతున్న సమయంలో ఆ తెల్లటి పావురాలు ఆకాశంలో ఎగురుతుంటే నిజంగానే విరాట్ కోహ్లీ కోసమే వచ్చినట్లే అనిపించింది. అదే సమయంలో స్టేడియం మొత్తం విరాట్ కోహ్లీ టెస్ట్ జెర్సీ ధరించి... మెరిసారు అభిమానులు. అయితే మ్యాచ్ కు వర్షం అడ్డంకి రావడంతో.... వాళ్ల జెర్సీలు పెద్దగా హైలెట్ కాలేదు. ఇది ఇలా ఉండగా వర్షం కారణంగా కేకేఆర్ వర్సెస్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్ రద్దు చేశారు. ఈ నేపథ్యంలో చెరో పాయింట్ వచ్చింది. దీంతో.. కేకేఆర్ ఇంటికి వెళ్లగా, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పాయింట్లు పట్టికలో మొదటి స్థానానికి చేరుకొని.. ప్లే ఆఫ్ కు వెళ్ళింది.




# ఐపీఎల్ రీస్టార్ట్.. కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్?



**భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్-2025 సీజన్ తిరిగి ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం(మే 17) చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ పునఃప్రారంభం కానుంది.**

ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ మెనెజ్‌మెంట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో అగ్రస్థానానికి ప్రమోట్ చేయాలని ఢిల్లీ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి.

ఢిల్లీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 13 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. ఈ మూడు మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు విజయం సాధిస్తే.. ఎటువంటి సమీకరణాలు లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంటుంది. ఈ క్రమంలో రాహుల్‌ను ఓపెనర్‌గా పంపాలని హెడ్ కోచ్ హేమంగ్ బదాని, మెంటార్ కెవిన్ పీటర్సన్ నిర్ణయం తీసుకున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఫాఫ్ డుప్లెసిస్‌తో కలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను రాహుల్ ప్రారంభించే అవకాశముంది. ఈ ఏడాది సీజన్‌లో రాహుల్ 10 మ్యాచ్‌లలో ఆడాడు. కేవలం ఒక్క మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. రెండు సార్లు మూడో స్థానంలో, మిగిలిన మ్యాచ్‌లలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు.

ఆరంభ మ్యాచ్‌లలో ఢిల్లీ ఇన్నింగ్స్‌ను జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డుప్లెసిస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఫ్రెజర్ మెక్ గర్క్‌ను పేలవ ఫామ్ కారణంగా ఢిల్లీ మెనెజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో అతడి స్థానంలో అభిషేక్ పోరెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే డుప్లెసిస్ గాయం బారిన పడడంతో కరుణ్ నాయర్ కూడా ఓపెనర్‌గా వచ్చాడు.

ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీకి ఓపెనర్లు మాత్రం మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఇప్పుడు రాహులైనా ఢిల్లీకి మంచి ఆరంభాలను అందిస్తాడో లేదో వేచి చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

# నీరజ్ చోప్రా కు ప్రధాని

## మోడీ అభినందనలు



చాలా కాలంగా ఊరిస్తున్న 90 మీటర్ల మార్కును అందుకున్న స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా.. ఇప్పుడు జావెలిన్‌ను మరింత దూరం విసరడంపై దృష్టిపెట్టాడు. శారీరకంగా ఇప్పుడు తాను చాలా బాగున్నానని తెలిపాడు. 27 ఏళ్ల నీరజ్ శుక్రవారం దోహా డైమండ్ లీగ్‌లో 90.23 మీటర్ల త్రోతో తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. ''90 మీటర్ల మార్కును అందుకున్నందుకు సంతోషంగా ఉంది. కానీ నేను, నా కోచ్ ఇంకా మెరుగుదల కోసం ప్రయత్నిస్తున్నాం. మేం ఫిబ్రవరి నుంచి మాత్రమే కలిసి పనిచేస్తున్నాం. ఇంకా నేర్చుకుంటున్నా'' అని నీరజ్ చెప్పాడు. దిగ్గజ ఆటగాడు జాన్ జెలెజ్నీ... నీరజ్ కోచ్. అత్యుత్తమ త్రో రికార్డు (98.48మీ) అతడి పేరిటే ఉంది. ''జెలెజ్నీ నా కోచ్‌గా ఉన్నందుకు సంతోషంగా ఉంది. మేం దక్షిణాఫ్రికాలో ఎంతో కష్టపడ్డాం. నా త్రోలో కొన్ని కోణాలపై ఇప్పటికే పని చేస్తున్నాం'' అని నీరజ్ అన్నాడు. ''మరింత దూరం విసరడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నది నా నమ్మకం. సుదీర్ఘ సీజన్‌కు ఇది ఆరంభం మాత్రమే'' అని చెప్పాడు. ''ఈ రోజు (శుక్రవారం) 90మీ విసురుతానని వార్మప్ సందర్భంగా నా కోచ్ చెప్పాడు. నేను 90 విసిరాక.. మరో 23 మీటర్లు విసరగలనని అన్నాడు'' అని నీరజ్ తెలిపాడు.నీరజ్‌కు ప్రధాని మోదీ అభినందన: కెరీర్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్‌ను అందుకున్న భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. పట్టుదల, క్రమశిక్షణ కారణంగానే అతడు ఈ ఫలితం సాధించాడని అన్నారు. ''ఇదో గొప్ప ఘనత. దోహా డైమండ్ లీగ్ సందర్భంగా 90 మీటర్ల మార్క్‌ను దాటినందుకు, వ్యక్తిగత అత్యుత్తమ త్రోను నమోదు చేసినందుకు నీరజ్‌కు అభినందనలు. పట్టుదల, క్రమశిక్షణ, ఆటపై ఎంతో ఇష్టం వల్లే అతడు ఈ ఫలితం సాధించాడు'' అని మోదీ పేర్కొన్నారు.

# టీమిండియా తదుపరి

## టెస్టు కెప్టెన్ అతడే: సునీల్ గవాస్కర్



ఇంగ్లండ్ టూర్‌కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లి టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం బీసీసీఐ సెలక్షన్ కమిటీకి పెద్ద తలనొప్పిగా మారింది. భారత జట్టుకు కొత్త టెస్టు కెప్టెన్‌ను ఎంపిక చేసేందుకు సెలక్టర్లు మల్లుగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. టెస్టు కెప్టెన్సీ రేసులో యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ముందుంజలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నప్పటికి.. బీసీసీఐ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. కెప్టెన్సీ రేసులో గిల్‌తో పాటు రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్ పేర్లు కూడా వినిపిస్తున్నాడు. తాజాగా ఇదే విషయంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. వీరి ముగ్గురిలో శుబ్‌మన్ గిల్‌కే గవాస్కర్ ఓటేశాడు. కాగా ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టును బీసీసీఐ మే 23న ప్రకటించే అవకాశముంది. అదే రోజున కొత్త టెస్టు కెప్టెన్ పేరును బీసీసీఐ వెల్లడించనుంది. "ప్రస్తుతం కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి అప్పగించినా మన సూపర్ లీడర్స్ ఎంఎస్ ధోని, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి స్థాయికి చేరుకోవడానికి కచ్చితంగా రెండేళ్లు పడుతోంది. ఈ ముగ్గురు టెస్టు కెప్టెన్సీకి సరికొత్త అర్థాన్ని తీసుకొచ్చారు. భారత కెప్టెన్సీకి ప్రధాన పోటీదారులైన గిల్, అయ్యర్, పంత్‌లను చూస్తుంటే, నాకు ధోని, రోహిత్, విరాట్ గుర్తుస్తున్నారు. బహుశా అయ్యర్, పంత్ కంటే గిల్‌కే కెప్టెన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా న్నాయి. గిల్‌కు అద్భుతమైన కెప్టెన్సీ స్కిల్స్ ఉన్నాయి. అంతేకాకుండా మైదానంలో చాలా చురుగ్గా ఉంటూ వ్యూహాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నాడు" అని గవాస్కర్ పేర్కొన్నాడు.